# ఆర్థిక వృద్ధి - ఆర్థికాభివృద్ధి

1. ఓ దేశంలోని వస్తు సేవల వాస్తవిక ఉత్పత్తి క్రమంగాను, స్థిరంగాను పెరుగుతున్నట్లయితే దాన్ని?

జ. ఆర్థిక వృద్ధి అంటారు

2. ఆర్థిక వృద్ధి ఓ ?

జ. దృగ్విషయం

3. ఆర్థిక వృద్ధి ముఖ్యంగా ఏ దేశాలకు సంబంధించింది?

జ. అభివృద్ధి చెందిన దేశాలు

4. ఆర్థిక వృద్ధి దేనిలో అధిక ఉత్పత్తిని సూచిస్తుంది?

జ. వస్తు సేవల

5. ఆర్థిక వృద్ధి ఓ దేశంలోని ఏ మార్పులను తెలియజేస్తుంది?

జ. పరిమాణాత్మక మార్పులు

6. జాతీయ ఆదాయం, తలసరి ఆదాయంలో జరిగే దీర్ఘకాలిక పెరుగుదల?

జ. ఆర్థిక వృద్ధి

7. ఓ దేశంలోని ఆర్థిక వృద్ధితోపాటు, సాంఘిక ఆర్థిక వ్యవస్థాపూర్వక మార్పులను సూచించేది?

జ. ఆర్థికాభివృద్ధి

8. ఆర్థిక పెరుగుదల కంటే భిన్నమైంది?

జ. ఆర్థికాభివృద్ధి

9. పునః పంపిణీతో కూడిన పెరుగుదలే?

జ. ఆర్థికాభివృద్ధి

10. ఆర్థికాభివృద్ధి దేని గురించి తెలియజేస్తుంది?

జ. సంపద, సంక్షేమం

11. ఆర్థికాభివృద్ధి?

జ. బహుముఖమైంది

SAKSHI

12. ఆర్థికాభివృద్ధి దేని జోక్యం లేకుండా సాధ్యం కాదు?

జ. ప్రభుత్వం

13. ఆర్థికాభివృద్ధి సాధారణంగా ఏ దేశాలకు సంబంధించింది?

జ. అభివృద్ధి చెందుతున్న దేశాలు

14. ఆర్థికాభివృద్ధి ఓ దేశంలోని ఏమార్పులను తెలియజేస్తుంది?

జ. గుణాత్మకమైన మార్పులు

15. ప్రజల జీవన విధానంలోని పెరుగుదలను సూచించేది?

జ. ఆర్థికాభివృద్ధి

16. ఆర్థికాభివృద్ధి సూచికలను ఎన్ని విధాలుగా వర్గీకరించొచ్చు?

జ. రెండు

17. సంపద, సంక్షేమం ఏ సూచికలు?

జ. ఆర్థికాభివృద్ధి సూచికలు

18. గుణాత్మకమైన పెరుగుదల, గుణాత్మక అభివృద్ధిని ఏమంటారు?

జ. ఆర్థికాభివృద్ధి

19. ఆర్థికాభివృద్ధి సూచికల్లో మొదటిది ఆర్థిక సూచికలు, రెండోది?

జ. సాంఘిక, జనాభా సూచికలు

20. సాధారణంగా చాలా తక్కువ తలసరి ఆదాయం ఆ దేశపు దేన్ని సూచిస్తుంది?

జ. పేదరికం

21. కాలం గడిచేకొద్దీ ఓ దేశం స్థూల జాతీయోత్పత్తి లేదా తలసరి ఆదాయం పెరిగితే అది దేనికి సూచిక?

జ. ఆర్థికాభివృద్ధి

22. ఓ సంవత్సరంలో ఓ దేశం జాతీయాదాయాన్ని ఆ దేశంలో ఉన్న జనాభాతో భాగిస్తే వచ్చేదే?

జ. తలసరి ఆదాయం

23. జాతీయాదాయాభివృద్ధితోపాటు పేదరికస్థాయిదిగువనున్న ప్రజలసంఖ్య తగ్గడం దేనికి సూచన?

జ. ఆర్థికాభివృద్ధి

24. ఆర్థిక అసమానతలు తగ్గితే ఏది జరిగిందని చెప్పొచ్చు?

జ. ఆర్థికాభివృద్ధి

25. తలసరి ఆదాయంలో పెరుగుదల, పేదరిక స్థాయిలో తగ్గుదల, ఉపాధిలో పెరుగుదల, ఆదాయ అసమానతల్లో తగ్గుదలలాంటి అంశాలు ఏ సూచికలుగా చెప్పొచ్చు?

జ. ఆర్థిక సూచీలు

26. అక్షరాస్యత రేటు, నగరీకరణ, జననరేటు, మరణరేటు, శిశు మరణ రేట్లు, ఆయుఃప్రమాణం లాంటి అంశాలు ఏ సూచికలు?

జ. సాంఘిక, జనాభా సూచికలు

27. ఎన్ని సంవత్సరాల వయసుపైబడిన మొత్తం జనాభాతో అక్షరాస్యుల సంఖ్యను భాగిస్తే అక్షరాస్యత రేటు కనుక్కోవచ్చు?

జ. ఏడు సంవత్సరాలు

28. దేశంలోని ఎక్కువ మంది ప్రజలు పట్టణాల్లోనూ, నగరాల్లోనూ నివసించుటనేమంటారు?

జ. నగరీకరణ

29. సగటున ఓ వ్యక్తి ఎంతకాలం బతుకుతాడు అని చెప్పేదే?

జ. ఆయుః ప్రమాణం

30. ఆయు ప్రమాణం దేనిని తెలుపుతుంది?

జ. ప్రజల సాధారణ ఆరోగ్యం

31. తక్కువ జననరేటు దేనికి ముఖ్య సూచిక?

జ. అభివృద్ధికి

32. సహజ వనరులు, మానవ వనరులు, మూలధన లభ్యత, సాంకేతిక ప్రగతి, యాజమాన్య నైపుణ్యాలు, విదేశీ వ్యాపారం – పెట్టుబడి లాంటి అంశాలు దేనిని ప్రభావితం చేస్తాయి?

జ. ఆర్థికాభివృద్ధిని

33. ఆర్థికాభివృద్ధిలో సహజ వనరుల పాత్ర అధికమని చెప్పినవారు?

జ. భౌమల్ మరియు లూయిస్(Bomal and Luayus)

34. సహజవనరులకు ఉదాహరణ?

జ. బొగ్గు, పెట్రోలియం, ఇనుము

35. దేశంలోని జనాభాను ఏ వనరులంటారు?

జ. మానవ వనరులు

36. దేని ద్వారా ఎక్కువ అభివృద్ధి సాధ్యపడుతుంది?

జ. నైపుణ్యం, సామర్థ్యం ఉన్న శ్రమశక్తి

37. పెట్టుబడిని ఆర్థికాభివృద్ధికి కీలక అంశంగా వర్ణించినవారు?

జ. లూయిస్

38. వ్యవస్థాపన దేనికి పునాది?

జ. ఆర్థికాభివృద్ధికి

39. ఆర్థికాభివృద్ధిలో వ్యవస్థాపన పాత్ర ఉందని నొక్కి చెప్పినవారు?

జ. షుంపీటర్

40. ఆర్థికాభివృద్ధికి ఇంజన్ లాంటిది?

జ. విదేశీ వ్యాపారం

41. విదేశీ వ్యాపారం దేనికి దారితీస్తుంది?

జ. శ్రమ విభజనకు, ప్రత్యేకీకరణకు

42. భారతదేశంలో 2001 లెక్కల ప్రకారం అక్షరాస్యత శాతం?

జ. 65.38

43. 2001 లెక్కల ప్రకారంలో భారతదేశంలో ప్రతి 1000 మందికి జనన రేటు?

జ. 26.1

44. జననాల రేటు తగ్గించే ఓ విధానం?

జ. కుటుంబ నియంత్రణ పథకం

45. నగరీకరణ అంటే?

జ. నగర జనాభా పెరగడం

46. అక్షరాస్యత పెరగడం వల్ల?

జ. ఉత్పాదక రేటు పెరగుతుంది.

47. మరణరేటు తగ్గుదల?

జ. జనాభా సూచిక

48. శిశువుకు మొదటి గురువు?

జ. తల్లి

49. ఆర్థికాభివృద్ధికి మరో పేరు?

జ. ఆర్థిక ప్రగతి

50. ఆర్థికాభివృద్ధితోపాటు అసమానతలు, పేదరికం పెరగకుండా ఉంటే ఏది పెరుగుతుంది?

జ. ఆర్థిక శ్రేయస్సు

51. ఆర్థికాభివృద్ధి జరిగే కొద్దీ ఏ రంగం ప్రాధాన్యత తగ్గుతుంది?

జ. ప్రాథమిక రంగం

52. 2001 ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం?

జ. 9982 రూపాయలు

53. 2001 ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయంలో ప్రాథమిక రంగం వాటా?

జ. 32.11 శాతం

54. 2001 ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయంలో తృతీయ రంగం వాటా?

జ. 45.25 శాతం

55. భారతదేశంలో ఏ సంవత్సరంలో హరిత విప్లవం ప్రారంభించారు?

జ. 1965

56. 2001 ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయంలో ద్వితీయ రంగం వాటా?

జ. 22.64 శాతం

57. తృతీయ రంగానికి మరో పేరు?

జ. సేవారంగం

58. సేవారంగం ఏ సౌకర్యాలను అందజేస్తుంది?

జ. అవస్థాపన

59. వాతావరణ సమతౌల్యానికి పునాదులు?

జ. అడవులు

60. వ్యవసాయాధారిత పరిశ్రమలు వేటిని ఉత్పత్తి చేస్తాయి?

జ. వినియోగ వస్తువులు

61. వ్యవసాయమంలో ఓ ఎకరాకు/ హెక్టారుకు వచ్చే దిగుబడినే ఏమంటారు?

జ. ఉత్పాదకత

62. ఆర్థికాభివృద్ధికి, మానవ వనరుల అభివృద్ధికి ఏరంగం పాత్ర ప్రధానమైంది?

జ. సేవారంగం

63. సంక్షేమ కార్యకలాపాలు దేనికి నాంది?

జ. శ్రేయోరాజ్య స్థాపన

64. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడానికి సంకల్పించిన కార్యక్రమం?

జ. అక్షరజ్యోతి

65. పేదవారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సబ్సిడీ బియ్యం పథకం ఎన్‌టీ రామారావు ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?

జ. 1983

66. సారాయి ఉత్పత్తిని, వినియోగాన్ని రాష్ట్రంలో నిషేదించిన సంవత్సరం?

జ. 1993

67. 1నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఉచితంగా ఏ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం ఇస్తుంది?

జ. 1994 – 95

68. 2001 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో శిశుమరణాల రేటు?

జ. 66

69. 2001 లెక్కల ప్రకారం కేరళ రాష్ట్రంలో శిశు మరణాల రేటు?

జ. 32

70. 1991 లెక్కల ప్రకారం భారతదేశంలో అక్షరాస్యత రేటు శాతం?

జ. 52.2 శాతం

71. 2001 లెక్కల ప్రకారం భారతదేశం తలసరి నికర జాతీయోత్పత్తి?

జ. 10254 రూపాయలు

72. భారతదేశంలో పేదరికపు స్థాయి 1960-61లో 54శాతం ఉంటే, 2007 సంవత్సరం అంచనాల ప్రకారం ఎంత శాతానికి తగ్గింది?

జ. 19.3 శాతం

73. భారతదేశంలో సరాసరి జీవితం(life expectancy) 1951 సంవత్సరంలో 32 ఉంటే, 2007 సంవత్సరం అంచనాల ప్రకారం ఎంత వృద్ధి చెందింది?

జ. 63.4 శాతం

74. 2001 లెక్కల ప్రకారం భారతదేశంలో పురుషుల అక్షరాస్యత రేటు శాతం?

జ. 75.85 శాతం

75. 2001 లెక్కల ప్రకారం భారతదేశంలో స్త్రీల అక్షరాస్యత రేటు శాతం?

జ. 54.16 శాతం

76. 2011 ప్రకారం అక్షరాస్యత 69.8 శాతం నుంచి ఎంత శాతం వరకు పెరిగింది?

జ. 74 శాతం

77. 2011 లెక్కల ప్రకారం పురుషుల అక్ష్యరాస్యత శాతం?

జ. 82.14 శాతం

78. 2011 లెక్కల ప్రకారం స్త్రీల అక్షరాస్యత శాతం?

జ. 65.46 శాతం

79. 2011 లెక్కల ప్రకారం శిశు మరణాల రేటు?

జ. 30 : 1000

80. 2006 – 07 ఆంధ్ర ప్రదేశ్ తలసరి ఆదాయం?

జ. 23,898 రూపాయలు

81. 1993–2001 మధ్య కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి ఎన్ని రెట్లు పెరిగింది?

జ. 1.3

82. జాతీయ తలసరి ఆదాయం కంటే ఆంధ్ర ప్రదేశ్ తలసరి ఆదాయం?

జ. తక్కువ

83. మొత్తం ఉత్పత్తిని దాని విస్తీర్ణంతో భాగిస్తే ఏమి వస్తుంది?

జ. ఉత్పాదకత

84. ఏ పంటలపై హరిత విప్లవం ప్రభావం అధికంగా ఉంది?

జ. ఆహార పంటలు

85. 2008–09 లెక్కల ప్రకారం సేవారంగం వృద్ధి రేటు?

జ. 10.06 శాతం

86. 2008–09 లెక్కల ప్రకారం జాతీయ ఎగుమతుల్లో మన రాష్ట్రం శాతం?

జ. 15.20 శాతం

87. పారిశ్రామికీకరణ పుంజుకునే దశలో ఏ పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి?

జ. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు

88. 2007 – 08 నాటికి సేవారంగం వాటా?

జ. 56.60 శాతం

89. ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి ప్రధానంగా ఏ మార్గాల ద్వారా లభిస్తున్నాయి?

జ. జలవనరులు, థర్మల్

90. 1961–2001 మధ్యకాలంలో ద్వితీయ రంగం నుంచి లభించే ఆదాయం 8 నుంచి ఎంత శాతానికి పెరిగింది?

జ. 23

91. 1960 - 99 మధ్య కాలంలో ఫ్యాక్టరీల సంఖ్య ఎన్ని రెట్లు పెరిగింది?

జ. 31

92. 1955 - 56 నాటికి నీటిపారుదల కల్గిన పంట పొలాల విస్తీర్ణం 32 లక్షల హెక్టార్లు మాత్రమే. ఈ విస్తీర్ణం 2000-01 నాటికి ఎన్ని హెక్టార్లకు చేరింది?

జ. 45 లక్షల

93. వ్యవసాయ ఉత్పత్తి సూచీ సంఖ్యలను ఎన్ని సంవత్సరాల ఉత్పత్తి ఆధారంగా తయారు చేస్తారు?

జ. మూడేళ్ల

94. 1982 - 83లో ఆహారేతర పంటల విస్తీర్ణం శాతం 24 కాగా 2000-01 నాటికి ఎంత శాతం?

జ. 35 శాతం

SAKSHI